APTEL/26/A4269

# అనంత సూర్య

తెలుగువార్త

ప్రచురణ : శ్రీ సత్యసాయి / అనంతపురం    ఎడిటర్ : సి హరికృష్ణ    సోమవారం 01, జూన్ 2026    సంపుటి: 01    సంచిక : 06    పేజీలు : 04    వెల: 2-00/-



# రష్యా పర్యటనకు నారా లోకేష్



2లో

- పెట్టుబడులే ప్రధాన లక్ష్యం
- పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు

అమరావతి, మే 31 : ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనకు సిద్ధమయ్యారు. జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు ఆయన రష్యాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో జరగనున్న సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో మంత్రి లోకేష్ పాల్గొననున్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు హాజరుకానున్నారు.



2లో

# సరిహద్దు భద్రతపై అమిత్ షా సమీక్ష

- భుజ్‌లో ఉన్నతస్థాయి సమావేశం
- అక్రమ చొరబాట్లపై కఠిన హెచ్చరిక
- భద్రతకు కొత్త కార్యాచరణ

భుజ్, మే 30 (అనంత సూర్య న్యూస్) : కేంద్ర హోంమంత్రి అమిత్ షా గుజరాత్ రాష్ట్రంలోని భుజ్‌లో సరిహద్దు భద్రతకు సంబంధించిన కీలక సమావేశానికి అధ్యక్షత వహించారు.

# సైనిక శక్తికి ప్రతీకగా వాటిక



2వ పేజీలో

**లక్నోలో నౌసేన శౌర్య వాటిక ప్రారంభం**

**ప్రారంభించిన రక్షణ మంత్రి**

**యువతకు స్ఫూర్తినిచ్చే ప్రదర్శనలు**

. లక్నో, మే 31 (అనంత సూర్య న్యూస్) : ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో నూతనంగా ఏర్పాటు చేసిన నౌసేన శౌర్య వాటికను కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ వాటిక లక్నో నగరానికి కొత్త గుర్తింపుగా నిలవడంతో పాటు దేశభక్తి, సైనిక

# విగ్రహం పునరుద్ధరించాలి: షర్మిల

- నంద్యాల ఘటనపై ఆగ్రహం
- ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- ఆమరణ దీక్ష హెచ్చరిక

నంద్యాల, మే 31 (అనంత సూర్య న్యూస్) : నంద్యాల జిల్లాలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం ధ్వంసం ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించిన ఆమె,



2లో

# గాజువాకలో ఘోర ప్రమాదం



2లో

- లారీని ఢీకొట్టిన బస్సు
- ముగ్గురు అక్కడికక్కడే మృతి
- ఏడుగురికి తీవ్ర గాయాలు

విశాఖపట్నం, మే 31 (అనంత సూర్య న్యూస్) : విశాఖ జిల్లా గాజువాకలో ఆదివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, రాజమహేంద్రవరం నుంచి సుమారు 30 మంది ప్రయాణికులతో పా-ర్వతీపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేకువజామున నాలుగు గంటల సమయంలో గాజువాకలోని శ్రీనగర్ సమీపానికి చేరుకుంది. ఈ సమయంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీని బస్సు డ్రైవర్ గమనించకపోవడంతో ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. బస్సు అధిక వేగంతో లారీని ఢీకొట్టడంతో బస్సు అధిక వేగంతో లారీని

# షాదీఖానా

## తెరవాలంటూ నిరసన





2లో

- మైనారిటీల హక్కులపై డిమాండ్
- టీడీపీపై అవినాష్ విమర్శలు
- ప్రజలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి

విజయవాడ, మే 31 (అనంత సూర్య న్యూస్) : తూర్పు నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీల చిరకాల కోరిక అయిన షాదీఖానాను వెంటనే

# కృష్ణకు చంద్రబాబు నివాళి



3లో



- జయంతి సందర్భంగా స్మరణ
- సినీ సేవలను కొనియాడిన సీఎం
- మహానటుడికి ఘన వందనం

అమరావతి, మే 31 (అనంత సూర్య న్యూస్) : తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన పద్మభూషణ్ ఘట్టమనేని కృష్ణ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘన నివాళులర్పించారు.

# గాయపడిన హోంగార్డుకు పరామర్శ

- ఆసుపత్రిలో మంత్రి సందర్శన
- వైద్య సేవలపై ఆరా
- నిందితులపై కఠిన చర్యలు



3లో



# గోగులమ్మ జాతరలో మంత్రి

- నెలకుర్రులో వైభవ వేడుకలు
- అమ్మవారి ఆశీస్సులు పొందిన మంత్రి
- భక్తులతో సందడి చేసిన నాయకులు

2లో

మచిలీపట్నం, మే 31 (అనంత సూర్య న్యూస్) : మచిలీపట్నం రూరల్ మండలం నెలకుర్రు గ్రామంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ గోగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పార్టీ నాయకులతో కలిసి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సరిహద్దు భద్రతపై అమిత్ షా సమీక్ష



(మొదటిపేజీ తర్వాత)

అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులు, అక్రమ చొరబాట్లు, స్మగ్లింగ్ నియంత్రణ, తీర భద్రత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, భద్రతా దళాల సమన్వయంతో గుజరాత్ భద్రతా వ్యవస్థలో గణనీయమైన మార్పు వచ్చిందని పేర్కొన్నారు. సరిహద్దు కంచెల నిర్మాణం, సముద్ర భద్రత చర్యలు, కఠిన నిఘా కారణంగా రాష్ట్రంలో అక్రమ చొరబాట్లు, సరిహద్దు దాటి జరిగే స్మగ్లింగ్ పూర్తిగా నియంత్రణలోకి వచ్చాయని అమిత్ షా తెలిపారు. భద్రతా సంస్థలు నిరంతరం అప్రమత్తంగా పనిచేయడం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో శాంతి భద్రతలు మెరుగుపడ్డాయని అన్నారు.

సరిహద్దు జిల్లాల్లో జనాభా మార్పులను జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని హోంమంత్రి ఆదేశించారు. పారిశ్రామిక యూనిట్లు ఏర్పడటం వల్ల సరిహద్దు ప్రాంతాలకు తిరిగి వలసలు పెరగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. అయితే జనాభా మార్పులపై నిరంతర నిఘా అవసరమని సూచించారు. ప్రతి సరిహద్దు జిల్లాకు ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్రామాణిక కార్యాచరణ విధానాలను రూపొందించాలని అమిత్ షా సూచించారు. ఇప్పటికే స్థిరపడిన అక్రమ చొరబాటుదారులను గుర్తించడం, డ్రోన్లు, మాదకద్రవ్యాల ముప్పును ఎదుర్కోవడం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక పరిపాలన వ్యవస్థ మరింత చురుకుగా వ్యవహరించాలని చెప్పారు.

అంతర్జాతీయ సరిహద్దుకు సున్నా నుంచి పదిహేను కిలోమీటర్ల పరిధిలో ఉన్న అన్ని అక్రమ ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని హోంమంత్రి స్పష్టం చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో మతోన్మాదాన్ని ప్రోత్సహించే కేంద్రాలపై కఠిన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. చట్ట ఉల్లంఘనల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని హెచ్చరించారు. ప్రతి జిల్లాలో సరిహద్దు భద్రత సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేయాలని అమిత్ షా సూచించారు. ఈ బృందంలో సరిహద్దు భద్రతా దళం, తీర రక్షక దళం, ఆదాయపు పన్ను శాఖ, అమలు సంచాలక విభాగం, బ్యాంకింగ్ ప్రతినిధులు ఉండాలని పేర్కొన్నారు. హవాలా లావాదేవీలు, అనుమానాస్పద ఆర్థిక వ్యవహారాలు, షెల్ కంపెనీలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.



# గాజువాకలో ఘోర ప్రమాదం

(మొదటిపేజీ తర్వాత)

ఢీకొట్టడంతో వాహనం ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద తీవ్రతకు బస్సులోని ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. ఢీకొన్న ప్రభావంతో డ్రైవర్ క్యాబిన్ పూర్తిగా నుజ్జునుజ్జయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ రాంబాబు, ప్రయాణికురాలు ఈశ్వరమ్మతో పాటు మరో గుర్తుతెలియని మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గాజువాక పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో గాయపడిన వారిని బయటకు తీసి అంబులెన్సుల ద్వారా కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. లారీ రోడ్డుపై ఎందుకు నిలిపి ఉంచారనే అంశంతో పాటు ఇతర కోణాల్లో కూడా విచారణ చేపడుతున్నారు. ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది..

# షాదీఖానా తెరవాలంటూ నిరసన

(మొదటిపేజీ తర్వాత)

ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన దేవినేని అవినాష్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో సుమారు రూ. 2.5 కోట్ల వ్యయంతో షాదీఖానా నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ముస్లిం మైనారిటీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఈ భవనాన్ని నిర్మించామని పేర్కొన్నారు. గతంలో స్థల వివాదాలు, సాంకేతిక సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించి పనులు పూర్తి చేశామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని అవినాష్ ఆరోపించారు. భవన నిర్మాణంలో మిగిలిన స్వల్ప పనులను కూడా పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం వల్లే పనులు పూర్తి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గంలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే చేపట్టినవని అవినాష్ తెలిపారు. రహదారులు, పార్కులు, నీటి ట్యాంకులు, కృష్ణలంక రిటైనింగ్ వాల్, గుణదల కొండ అభివృద్ధి వంటి పనులు అప్పట్లోనే అమలయ్యాయని గుర్తు చేశారు. వాటిని ప్రస్తుతం తమ ఘనతగా చూపించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమం, అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని అవినాష్ పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల ద్వారానే తమ పార్టీ గుర్తింపు పొందిందని అన్నారు. రాజకీయ విమర్శలు, ఆరోపణల కంటే ప్రజా సమస్యల పరిష్కారంపైనే దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ముస్లిం మైనారిటీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని అవినాష్ కోరారు. తాళాలు వేసి ఉన్న షాదీఖానాను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్నోలో నౌసేన శౌర్య వాటిక ప్రారంభం



(మొదటిపేజీ తర్వాత)

సైనిక స్ఫూర్తిని పెంపొందించే కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నౌసేన శౌర్య వాటికలో భారత నౌకాదళానికి సంబంధించిన అనేక పరికరాలు, యుద్ధ వేదికలు, రక్షణ సామగ్రిని ప్రదర్శనకు ఉంచినట్లు రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. వీటిని సందర్శించే ప్రజలు భారత సైనిక శక్తి, సాంకేతిక సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలు ముఖ్యంగా యువతలో దేశ రక్షణ పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. సైన్యంలో సేవలందించాలనే స్ఫూర్తిని కలిగించేలా ఈ వాటిక రూపొందించబడిందని తెలిపారు. దేశ భద్రత కోసం నౌకాదళం చేస్తున్న సేవలను ప్రజలకు చేరువ చేసే ప్రయత్నంగా దీనిని అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు రూపకల్పన, అభివృద్ధిలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని రక్షణ మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించిందని ప్రశంసించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నౌసేన శౌర్య వాటికలో ఏర్పాటు చేసిన ప్రదర్శనల ద్వారా భారత నౌకాదళ చరిత్ర, సాంకేతిక అభివృద్ధి, రక్షణ రంగ పురోగతి గురించి సందర్శకులు అవగాహన పొందే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు, యువతకు ఇది ఒక ప్రత్యేక అధ్యయన కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. దేశభక్తి భావాలను పెంపొందించడంతో పాటు భారత సైనిక దళాల గొప్పతనాన్ని చాటిచెప్పే వేదికగా నౌసేన శౌర్య వాటిక నిలవాలని రాజ్‌నాథ్ సింగ్ ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇది లక్నో నగరంలోని ప్రధాన ఆకర్షణల్లో ఒకటిగా మారనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# రష్యా పర్యటనకు లోకేష్

(మొదటిపేజీ తర్వాత)



ఈ వేదిక ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూల పరిస్థితులను ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.

రాష్ట్రంలో ఐటీ, విద్య, తయారీ, మౌలిక వసతులు, నూతన సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాలపై లోకేష్ ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. విదేశీ పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, పారిశ్రామిక విధానాలను వివరించి పెట్టుబడులకు ఆహ్వానించనున్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా నిలబెట్టేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థల ప్రతినిధులతో నిర్వహించే ప్రత్యేక సమావేశాల్లో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ సమావేశాలు జరగనున్నాయి.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. విదేశీ పర్యటనల ద్వారా పారిశ్రామికవేత్తలతో ప్రత్యక్షంగా చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలో లోకేష్ రష్యా పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ పర్యటన ఫలితంగా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. వివిధ రంగాల్లో పెట్టుబడులు రావడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# గోగులమ్మ జాతరలో మంత్రి

(మొదటిపేజీ తర్వాత)



జాతర ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో జాతర వేడుకలను నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సంప్రదాయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను కాపాడటంలో ఇలాంటి జాతరలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని అన్నారు.

జాతర సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ఉత్సవాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. సమీప గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రితో పలు స్థానిక సమస్యలను ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జాతర కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల కోలాహలం మధ్య నెలకుర్రు గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది.

# మహిళలకు 33 శాతం సీట్లు

(మొదటిపేజీ తర్వాత)

విగ్రహాన్ని వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నంద్యాలలో ఆమరణ దీక్ష చేపడతానని హెచ్చరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ నంద్యాలలోని శ్రీనివాస సెంటర్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహంపై ఓ వ్యక్తి దాడి చేసి ధ్వంసం చేశాడని పేర్కొన్నారు. పట్టపగలు ఈ ఘటన జరుగుతున్నప్పటికీ అక్కడే ఉన్న పోలీసులు దానిని అడ్డుకోలేకపోవడం అత్యంత బాధాకరమని విమర్శించారు. చట్టాన్ని అమలు చేయాల్సిన యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. దాడికి పాల్పడిన వ్యక్తికి మానసిక పరిస్థితి సరిగా లేదని చెప్పడం ద్వారా పోలీసులు బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని షర్మిల వ్యాఖ్యానించారు. అసలు ఘటన వెనుక ఉన్న కారణాలు, దానికి ప్రేరేపించిన వ్యక్తులు లేదా శక్తులు ఎవరో వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇటువంటి ఘటనలను ప్రభుత్వం కఠినంగా అరికట్టాలని షర్మిల కోరారు. ప్రజాదరణ పొందిన నాయకుల విగ్రహాలపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు రాజకీయ విద్వేషాలను పెంచే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తితో పాటు అతని వెనుక ఉన్న వారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి ప్రజలలో నెలకొన్న ఆందోళనను తొలగించాలని కోరారు. విగ్రహాల ధ్వంసం వంటి ఘటనలపై రాజీ లేని వైఖరి అవలంబించాలని సూచించారు. ధ్వంసమైన విగ్రహం స్థానంలో వెంటనే కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోకపోతే నంద్యాలలోని అదే శ్రీనివాస సెంటర్ వద్ద ఆమరణ దీక్ష చేపడతానని హెచ్చరించారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం



అనంతపురం, మే 31 అనంత సూర్య న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు శ్రీనివాసులు వారి తాత, స్వతంత్ర సమరయోధులు, పెనుకొండ సమితి మాజీ ప్రెసిడెంట్ కీర్తిశేషులు రామచంద్రయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం కార్యక్రమానికి సహకారం అందించటంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. దాదాపు 200 మందికి అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి, రామకృష్ణ, కిష్టప్ప, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన హోంగార్డుకు పరామర్శ



(మొదటి పేజీ తర్వాత)

విశాఖపట్నం, మే 31 (అనంత సూర్య న్యూస్) : విధి నిర్వహణలో ఉండగా దాడికి గురై గాయపడిన హోంగార్డు కేవీ రమణను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. షీలానగర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లిన ఆమె బాధితుడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. హోంగార్డుకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కేవీ రమణ కుటుంబ సభ్యులను కలిసిన మంత్రి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చికిత్సకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆసుపత్రి అధికారులకు సూచించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం కష్టపడుతున్న భద్రతా సిబ్బందిపై దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసినట్లు మంత్రి వెల్లడించారు. చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేరాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల రక్షణ కోసం పనిచేస్తున్న పోలీసులకు అవసరమైన మద్దతు అందిస్తామని పేర్కొన్నారు. భద్రతా సిబ్బంది మనోధైర్యాన్ని పెంపొందించే చర్యలు కూడా కొనసాగుతాయని వెల్లడించారు. ప్రజల భద్రత కోసం అనునిత్యం కృషి చేస్తున్న పోలీసు సిబ్బందికి ప్రజలు కూడా సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మరింత పటిష్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో చట్టం తన పని తాను చేసుకుంటుందని ఆమె స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రముఖుల విగ్రహాలకు ఏపీలో స్వాగతం

## - విష్ణువర్ధన్ రెడ్డి




విశాఖపట్నం, మే 31 (అనంత సూర్య న్యూస్) : తెలంగాణలో పుట్టిన ప్రముఖుల విగ్రహాలను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తే స్వాగతిస్తామని బీజేపీ సీనియర్ నాయకుడు వై విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు చెందిన కవులు, కళాకారులు, మేధావులు తెలుగు ప్రజల ఉమ్మడి వారసత్వమని, వారి గౌరవానికి ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.విగ్రహాల ఏర్పాటు వంటి అంశాలను రాజకీయ వివాదాలుగా మార్చడం సమాజానికి మంచిది కాదన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమై ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలను ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు.తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం మరింత బలపడాలని, రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని బీజేపీ ఆకాంక్షిస్తోందని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు

# కృష్ణకు చంద్రబాబు నివాళి

మొదటి పేజీ తర్వాత



అమరావతి, మే 31 (అనంత సూర్య న్యూస్) : తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన పద్మభూషణ్ ఘట్టమనేని కృష్ణ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘన నివాళు లర్పించారు. తెలుగు చిత్రసీమ అభివృద్ధికి కృష్ణ అందించిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయనను గొప్ప నటుడు, దర్శకుడు, సాహసోపేత నిర్మాతగా కొనియాడారు. జయంతి సందర్భంగా తన అధికారిక సామాజిక మాధ్యమ వేదిక ద్వారా స్పందించిన ముఖ్యమంత్రి, తెలుగు సినిమాకు నూతన సాంకేతికతలను పరిచయం చేయడంలో ఘట్టమనేని కృష్ణ ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. ఆయన కృషి వల్లే తెలుగు సినిమా కొత్త దిశగా అడుగులు వేసిందని అభిప్రాయపడ్డారు. సినీ రంగ అభివృద్ధి కోసం కృష్ణ చేసిన కృషి చిరస్మరణీయమని చంద్రబాబు తెలిపారు. నటుడిగా మాత్రమే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా కూడా ఎన్నో ప్రయోగాలు చేసి తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు.

కొత్త సాంకేతికతలు, వినూత్న ఆలోచనలను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయడంలో కృష్ణ కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సినీ రంగంలో ఆయన సాహసోపేత నిర్ణయాలు తరువాతి తరాలకు స్ఫూర్తిగా నిలిచాయని వివరించారు. అభిమానుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన మహానటుడిగా కృష్ణ ఎప్పటికీ గుర్తుండిపోతారని చంద్రబాబు అన్నారు. తెలుగు సినీ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కృష్ణ జయంతి సందర్భంగా సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఆయనను స్మరించుకుంటున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమకు అందించిన విశేష సేవలకు గాను ఆయనకు ఘనంగా నివాళులు అర్పిస్తూ అభిమానులు, సినీ ప్రముఖులు జ్ఞాపకాలను పంచుకుంటున్నారు.

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**- తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి పేరు తేవాలి**

**-కనకదాస ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవంలో మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథి**






అనంతపురం మే 31 అనంత సూర్య న్యూస్ : పిల్లలు బాగా చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలని.. తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి సవితమ్మ, ఎంపీ బీకే పార్థసారథులు పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గుత్తి రోడ్డులోని కనకదాస కళ్యాణ మండపంలో పదవ తరగతిలో 550 మార్కుల పైన.. ఇంటర్మీడియట్ లో 900 మార్కులు పైన వచ్చిన 489 మంది అత్యంత ప్రతిభ కనబరిచిన ఉమ్మడి జిల్లా విద్యార్థిని విద్యార్థులకు కనకదాస ప్రతిభా పురస్కారాలు మంత్రి సవిత, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పద్మావతి, మంగళ కుంట నాగరాజు, ట్రెజరర్ అట్టే ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుక బడిన తరగతుల సంక్షేమం, చేనేత, జోలి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే పార్థసారథి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మల్లికార్జున, కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య, రాష్ట్ర కురుబ సంఘం మహిళా అధ్యక్షురాలు బుల్లె శివ బాల, ఇంటెలిజెన్స్ ఎస్ పి వెంకటరాముడు వీరితోపాటు అనంతపురం సత్యసాయి జిల్లాల నలుమూలల నుండి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలలో పేరుగాంచిన మేధావులు, వివిధ శాఖల ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. మన కురుబ విద్యార్థులు ఇంత మంది ప్రతిభ కనబరచడం మన కులానికి గర్వకారణమని, మీరు భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయులు, మార్గదర్శకులన్నారు. మీరు భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదివి, ఉన్నత ఉద్యోగాలు సాధించి.. మీ తల్లిదండ్రులకు, ఈ సమాజానికి, మన కురబ కులానికి ఉపయోగపడాలన్నారు. ఎల్లప్పుడు మీకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. మీలో ఎవరైనా సివిల్స్ చదవాలనుకుంటే మీకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి మాట్లాడుతూ.. విద్యతోనే సమాజంలో మనకు సముచిత గుర్తింపు లభిస్తుందని, మీరు సామాజికంగా, ఆర్థికంగా,ఎదగాలని ఉన్నత ఉద్యోగాల్లో రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుని స్థిరపడాలని ఆకాంక్షించారు అంతేకాకుండా ఎవరైనా సివిల్స్ కోచింగ్ కు ఢిల్లీ వస్తే వారందరికీ ఉచిత వసతి సదుపాయం కల్పిస్తామని తెలియచేసారు. మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ . విద్యా పరంగా అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని, దానికోసమే మీరు అహర్నిశలు కష్టపడాలని తెలియజేశారు. డాక్టర్ కేసీ మహేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవగలిగితే మీరు ఉన్నత ఉద్యోగాలకు, మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని తెలియచేసారు. కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందుతున్నారని, ఈ పోటీ ప్రపంచంలో తట్టుకుని ఇన్ని మార్కులు తెచ్చుకోవడం మనందరికీ గర్వకారణం అని కొనియాడారు. కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి వచ్చిన వేల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు అందరికీ నాకు భోజనం పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. ఎస్ పి వెంకటరాముడు మాట్లాడుతూ.. మీ ప్రతిభ ఇంతటితో ఆగిపోకుండా మరింత ఉత్సాహంతో కష్టపడి ఇష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ లు సాధించి సమాజానికి సేవ చేసే విధంగా మీరు మారాలని తెలియజేశారు. మాస్టర్ మైండ్స్ బసవయ్య మాట్లాడుతూ . మనం సమాజంలో గౌరవ మర్యాదలు పొందాలంటే మనం విద్యాపరంగా, వైద్యరంగాలలో రాణించి, అందులో అందరికంటే ఉన్నతంగా చదవగలిగితే మన గౌరవం పెంపొందుతుందని తెలియజేశారు. గుత్తి డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులందరూ మంచి సాధ్యికి వెళ్లాలంటే మీరు అనుకున్న లక్ష్యం సాధించాలంటే ఒక స్థిరమైన లక్ష్యం గమ్యం ఏర్పరచుకొని, ఆ దిశగా సాగాలని తెలియజేసారు. ఎస్ వి వై పి మేనేజింగ్ డైరెక్టర్ పోతలయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల ఎదుగుదలకు తనవంతు సహాయ సహకారాలు అందించాలానే ఉద్దేశంతో అత్యంత ప్రతిభ కనబరిచిన 489 విద్యార్థులకు లక్ష రూపాయలు విలువ చేసే ఎగ్జిక్యూటివ్ ఫైల్స్ ను, అంతేకాకుండా ఫస్ట్ సెకండ్ వచ్చిన 6 మంది విద్యార్థులకు తనవంతుగా ఒక్కొక్క విద్యార్థికి 5 వేల రూపాయలను చొప్పున 30 వేల రూపాయలు అందిస్తున్నందుకు సంతోషపడుతున్నానన్నారు. రుచిస్ రమణ మాట్లాడుతూ.. ఇంత మంచి కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో నడిపి విజయవంతం చేసిన కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్సి ఇన్ఫ్రా ప్రాజెక్టు డైరెక్టర్ రవితేజ చెరుకూరి మాట్లాడుతూ.. అందరికి మెమొంటోస్ ఇచ్చే భాగ్యం నాకు రావడం నేను ఎంతో అదృష్టంగా భావిస్తున్నాననీ, మీరందరూ మంచి ఉన్నత చదువులు చదివి మంచి స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా 10వ తరగతిలో 550 ఇంటర్లో 900 పైన మార్కుల సాధించిన అత్యంత ప్రతిభ గలిగిన 489 మందికి మెమెంటో, మెడల్, ప్రశంసా పత్రంతో పాటు ప్రతి విద్యార్థికి 500 రూపాయలతో ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. కార్యక్రమం అనంతరం మంత్రి సవితమ్మని, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి రూ.50 వేలు, ఎస్వీవైపి మేనేజింగ్ డైరెక్టర్ గరుడంపల్లి పోతులయ్య లక్ష రూపాయలు, వచ్చిన వారందరికీ మంచి రుచికరమైన భోజన సదుపాయం ఏర్పాటు చేసిన దతుప్పటి ఈశ్వరయ్యకి, కేసీ రామన్న హాస్పిటల్ అధినేత డాక్టర్ కేసీ మహేష్ 50 వేల రూపాయలు, రుచిస్ రెస్టారెంట్ అధినేత బండి వెంకటరమణ 50 వేలు, ఆర్సి ఇన్ఫ్రా ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ రవితేజ చెరుకూరి 50 వేలు, మెడల్స్ దాత ఆకుతోటపల్లి మురళీమోహన్, గుత్తి ఉప విద్యాశాఖ అధికారికి, రిటైర్ టీచర్ రాయదుర్గం నాగరాజు తదితరులను కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పద్మావతి, ప్రధాన కార్యదర్శి మంగలకుంట నాగరాజు, కోశాధికారి అట్టే ఓబులేసు, గౌరవాధ్యక్షులు దండు వెంకటరాముడు, అడ్వైజర్ చైర్మన్ గజ్జల రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ పెనకలపాటి జనార్ధన్, చిట్రా సూర్యనారాయణ, బి కె నారాయణ, ఉపాధ్యక్షులు బుల్లె ఆదినారాయణ, పాటిల్ హరికృష్ణ చిట్రా పుల్లయ్య, గోసల వెంకటరాముడు, ఋషింగమయ్యా, జగన్నాథ్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బుల్లె శంకర్, కార్యదర్శులు పరంధామా, ప్రతాప్, అక్కులప్ప, ఉమేష్, అట్టే మల్లికార్జున, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాల్లో పలు శాఖల పనితీరుపై అసంతృప్తి



అనంతపురం, మే 31 (అనంత సూర్య న్యూస్) : అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన వివిధ స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించారు.సమావేశానికి ముందు ఇటీవల మరణించిన కుందుర్పి జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు.సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు, సంక్షేమ కార్యక్రమాలను సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామీణ నీటి పారుదల, విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, విద్యుత్ శాఖల పనితీరుపై చైర్‌పర్సన్ అసంతృప్తి వ్యక్తం చేశారు.జీజీహెచ్‌కు వచ్చే రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, మహాప్రస్థాన వాహనాల అందుబాటును నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు వెంటనే ఆర్బీకేల ద్వారా విత్తనాల పంపిణీ చేపట్టడంతో పాటు పంటల బీమాపై అవగాహన కల్పించాలని సూచించారు.స్థాయీ సంఘ సభ్యులు తమ నియోజకవర్గాల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో జడ్పీ సీఈఓ జయలక్ష్మి, డిప్యూటీ సీఈఓ (ఐ/సి) మల్లిఖార్జున, జెడ్పీటీసీ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ముంబయిలో మళ్లీ గ్యాస్ ధరల షాక్




ముంబయి (అనంత సూర్య న్యూస్) :, మహారాష్ట్ర రాజధాని ముంబయిలో సామాన్యులపై ఇంధన భారం మరింత పెరిగింది. ముంబయి, పరిసర ప్రాంతాల్లో కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరను కిలోగ్రాముకు రూ.2 మేర పెంచినట్లు గ్యాస్ పంపిణీ సంస్థ ప్రకటించింది. కేవలం 16 రోజుల వ్యవధిలో ధరలు పెరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం.వాహనాల కోసం వినియోగించే గ్యాస్‌తో పాటు గృహ అవసరాలకు పైప్‌ల ద్వారా సరఫరా చేసే సహజ వాయువు ధరలను కూడా పెంచినట్లు సంస్థ వెల్లడించింది. తాజా సవరణతో ముంబయిలో గ్యాస్ ధర కిలోగ్రాముకు రూ.86కు చేరింది. గృహ వినియోగ గ్యాస్ ధర కూడా స్వల్పంగా పెరిగింది.ఈ తాజా పెంపుతో మే నెల మధ్య నుంచి ఇప్పటివరకు గ్యాస్ ధరలు మొత్తం రూ.4 మేర పెరిగినట్లయింది. దీంతో వాహనదారులు, గృహ వినియోగదారులపై అదనపు భారం పడనుంది.కేంద్ర ప్రభుత్వం నుంచి లభించే దేశీయ గ్యాస్ కేటాయింపులు తగ్గడం, బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు గ్యాస్ కొనుగోలు చేయాల్సి రావడం, అంతర్జాతీయంగా రూపాయి విలువ క్షీణించడం వంటి కారణాల వల్ల వ్యయం పెరిగిందని సంస్థ తెలిపింది.మరోవైపు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పలు నగరాల్లో గ్యాస్ పంపిణీ సంస్థలు ఇప్పటికే ధరలను పెంచగా, మరికొన్ని సంస్థలు కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.అంతర్జాతీయ మార్కెట్‌లో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ ధరల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో వాహనదారులు, గృహిణుల నెలవారీ ఖర్చులు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## జూన్ 1 నుంచి మారనున్న యూపీఐ, ఏటీఎం నిబంధనలు..




హైదరాబాద్ (అనంత సూర్య న్యూస్) : జూన్ నెల ప్రారంభం కానుండటంతో దేశవ్యాప్తంగా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పలు కీలక మార్పులు అమల్లోకి రానున్నాయి. ముఖ్యంగా యూపీఐ మరియు ఏటీఎం సేవలకు సంబంధించిన కొత్త నిబంధనలు వినియోగదారులపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి. డిజిటల్ చెల్లింపులు, నగదు ఉపసంహరణలు చేసే వారు ఈ మార్పులపై ముందుగానే అవగాహన కలిగి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.యూపీఐ లావాదేవీల్లో పారదర్శకత పెంచే లక్ష్యంతో కొత్త విధానం అమల్లోకి రానుంది. ఇకపై యూపీఐ ద్వారా డబ్బులు పంపే సమయంలో లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో నమోదైన అసలు పేరు స్పష్టంగా కనిపించనుంది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసినా, మొబైల్ నంబర్ ద్వారా చెల్లింపు చేసినా బ్యాంకు రికార్డుల్లో ఉన్న పేరునే వినియోగదారులు చూడగలుగుతారు. ఈ మార్పుతో తప్పు ఖాతాలకు డబ్బులు పంపే ప్రమాదం తగ్గడంతో పాటు మోసాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.మరోవైపు ఏటీఎం సేవల్లో కూడా కొన్ని మార్పులు అమల్లోకి రానున్నాయి. పలు బ్యాంకులు ఇతర బ్యాంకుల ఏటీఎంలలో ఉచిత లావాదేవీల పరిమితిని తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. నగదు ఉపసంహరణ, బ్యాలెన్స్ పరిశీలన, మినీ స్టేట్‌మెంట్ వంటి సేవలపై అదనపు చార్జీలు విధించే అవకాశం ఉంది. ముఖ్యంగా తరచూ ఇతర బ్యాంకుల ఏటీఎంలను వినియోగించే ఖాతాదారులు ఈ మార్పులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తున్నారు.ఆర్థిక లావాదేవీలను సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కొత్త నిబంధనలను ముందుగానే తెలుసుకుని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని బ్యాంకింగ్ నిపుణులు పేర్కొంటున్నారు.




# అందంతో ఆకట్టుకుంటున్న జియా శంకర్

ముంబై (అనంత సూర్య న్యూస్) : టెలివిజన్, సినిమాలు, వెబ్ సిరీస్‌లలో తనదైన గుర్తింపు సంపాదించుకున్న నటి జియా శంకర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. అందం, ఫ్యాషన్ అభిరుచి, సహజమైన నటనతో ఆమెకు ప్రత్యేక అభిమాన వర్గం ఏర్పడింది.తెలుగు చిత్రంతో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించిన జియా శంకర్, ఆ తర్వాత తమిళం, మరాఠీ భాషల చిత్రాల్లోనూ నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. వివిధ భాషల్లో విభిన్న పాత్రలు పోషిస్తూ నటిగా తన ప్రతిభను చాటుకున్నారు.హిందీ టెలివిజన్ రంగంలో కూడా ఆమె విజయవంతమైన ప్రస్థానం కొనసాగింది. పలు ప్రముఖ ధారావాహికల్లో నటించి ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. తన సహజ నటనతో చిన్న తెరపై ప్రత్యేక గుర్తింపు సంపాదించారు.ప్రముఖ వినోద కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత ఆమెకు దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు లభించింది. ఆ కార్యక్రమంలో ఆమె ప్రవర్తన, నిజాయితీ, ఆత్మవిశ్వాసం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

నటనతో పాటు జియా శంకర్ ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ప్రత్యేక స్థానం సంపాదించారు. సంప్రదాయ దుస్తులు, ఆధునిక వస్త్రధారణ రెండింటిలోనూ ఆమె తనదైన శైలిని ప్రదర్శిస్తూ అభిమానులను ఆకర్షిస్తున్నారు.ముఖ్యంగా చీరలు, లెహంగాల్లో ఆమె కనిపించే తీరు సామాజిక మాధ్యమాల్లో తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. సంప్రదాయం, ఆధునికత కలయికతో కూడిన ఆమె శైలి యువతకు ఆదర్శంగా నిలుస్తోందినటనతో పాటు జియా శంకర్ ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ప్రత్యేక స్థానం సంపాదించారు. సంప్రదాయ దుస్తులు, ఆధునిక వస్త్రధారణ రెండింటిలోనూ ఆమె తనదైన శైలిని ప్రదర్శిస్తూ అభిమానులను ఆకర్షిస్తున్నారు.ముఖ్యంగా చీరలు, లెహంగాల్లో ఆమె కనిపించే తీరు సామాజిక మాధ్యమాల్లో తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. సంప్రదాయం, ఆధునికత కలయికతో కూడిన ఆమె శైలి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.



## ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు.. నేపాల్ యువ సంచలనం చరిత్ర



సింగపూర్, మే 31 (అనంత సూర్య న్యూస్) : అంతర్జాతీయ క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు బాదిన అరుదైన ఆటగాళ్ల జాబితాలో నే-పాల్ యువ ఓపెనర్ కుశాల్ భుర్టెల్ చోటు సంపాదించాడు. ఆసియా క్రీడల పురుషుల టీ20 క్వాలిఫయర్ టోర్నీలో చైనాతో జరిగిన మ్యాచ్‌లో అతడు ఈ అద్భుత ఘనత సాధించి ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన భుర్టెల్ చైనా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముఖ్యంగా ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో చుయూయ్ చెన్ వేసిన ఆరు బంతులను వరుసగా బౌండరీల అవతలికి తరలించి అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. కేవలం 43 బంతుల్లోనే 129 పరుగులు చేసి ప్రత్యర్థి బౌలింగ్ దాడిని పూర్తిగా చిత్తు చేశాడు. భుర్టెల్ విధ్వంసకర ఇన్నింగ్స్‌లో ఏకంగా 16 భారీ సిక్సర్లు నమోదయ్యాయి. అనంతరం డెంగ్ జింకీ బౌలింగ్‌లో అవుటైనా అప్పటికే మ్యాచ్ నేపాల్ ఆధీనంలోకి వెళ్లిపోయింది. అతడి తుఫాన్ ఇన్నింగ్స్ సాయంతో నేపాల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 313 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

314 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చైనా జట్టు ఆరంభం నుంచే ఒత్తిడిలో పడింది. నేపాల్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చైనా బ్యాటర్లు పెద్దగా ప్రతిఘటించలేకపోయారు. ఫలితంగా ఆ జట్టు కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయి భారీ పరాజయాన్ని చవిచూసింది. క్రికెట్ చరిత్రలో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో ఇప్పటికే హెర్షెల్ గిబ్స్, యువరాజ్ సింగ్, కీరన్ పోలార్డ్, జస్కరన్ మల్హోత్రా, దీపేంద్ర సింగ్ ఎయిరీ వంటి దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు ఆ జాబితాలో కుశాల్ భుర్టెల్ కూడా చేరి తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు. సింగపూర్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా పోటీపడుతున్నాయి. నేపాల్, చైనా, ఖతార్, మలేసియా గ్రూప్-ఎలో ఉండగా, బహ్రెయిన్, హాంకాంగ్, ఒమన్, సింగపూర్ జట్లు గ్రూప్-బిలో తలపడుతున్నాయి. ఈ భారీ విజయంతో నేపాల్ జట్టు టైటిల్ ఫేవరెట్‌గా నిలుస్తుండగా, భుర్టెల్ పేరు ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

Edior, Published and Owned by C Hari krishna, Published from D.no 1-3-780, Rajaka nagar, Anantapur- 515001,
Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main road, Pattikonda, Kurnool 518380 , **EDITOR : C HARI KRISHNA**